

# నవభూమి

## వరంగల్

అనుబంధం

12 నవంబర్,2024 మంగళవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


## జాతీయ విద్య దినోత్సవం, మైనారిటీ దినోత్సవ

# వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే





**దామెర నవంబర్ 11 (నవభూమి):** దామెర మండలం ఓగ్లాపూర్ గ్రామం ఎస్ బి ఐటి నందు గల మైనారిటీ పాఠశాల మరియు కళాశాలలో అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరంచుకుని జాతీయ విద్యాదినోత్సవం మరియు మైనారిటీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల శాసనభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి , గౌరవ అతిథిగా షైలాని బాబా దర్గా పీఠాధిపతి జనాబ్ షైలాని బాబా హాజరయ్యారు. రేవూరి ప్రకాష్ రెడ్డి మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ , ఈ నాటి పిల్లలు దేశానికి రేపటి పౌరులు , పిల్లలు మహనీయుడైనటువంటి అబుల్ కలాం ఆజాద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని , మొదటి విద్యా శాఖమంత్రిగా వారు చేసిన సేవల్ని మరిచిపోకుండా స్ఫూర్తిని తీసుకొని జీవితంలో ఎదగాలని తెలిపారు. ముస్లిం సమాజం నుండి అబ్దుల్ కలాం ఆజాద్ కూడా దేశానికి చాలా సేవలు చేశారని , పిల్లలు కూడా ఆ స్థాయిలో ఎదగాలని , తల్లి దండ్రులను , పెద్దలను , గురువుల్ని గౌరవించాలని తెలిపారు.చదువుతో పాటు ఆటపాటలతో రాణించాలని కోరారు, పాఠశాల చక్కగా నడుస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు.షైలానీ బాబా మాట్లాడుతూ , పిల్లలు మంచి సంస్కారం నేర్చుకోవాలని , స్వాతంత్ర్య సరయోధుల జీవితాన్ని తీసుకొని వారి మార్గంలో నడవాలని, మంచి విద్యాబుద్ధులు నేర్చుకోవాలని తెలిపారు.పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్ మాట్లాడుతూ , విద్యార్థులకు విద్యా గుణాన్ని , మంచి భవిష్యత్తుని ఇస్తుందని , జీవితంలో మంచి మార్పుని తీసుకొస్తుందని , విద్యతో పాటు ఆటపాటల్లో రాణించాలని కోరారు.కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, సైలని బాబా దర్గా పీఠాధిపతి సైలని బాబా, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కార్ ,దామెర ఎస్సై అశోక్ ,ఏఎస్ఐ యాకయ్య, , పాఠశాల ఉపాధ్యాయని ఉపాధ్యాయులు: చంద్రశేఖర్ , లతా దేవి, మాదేవి ,చైతన్య, సాయిలత, రమాదేవి, శ్రీకాంత్ ,నరేష్ సత్యనారాయణ ,తిరుపత చారి,ఉపేందర్, శశిధర్ ,ఉమాదేవి, నగేష్ ,ఇక్బాల్, కుమారస్వామి , ఫర్హాన మైమోనా, నజీరునిసా మరియు ,యుగేందర్ ఇలియాస్, మౌలి సాబ్ ,హఫిజ్, సాదిక్ ,జహీర్, శాంత ,హజీర, విద్యార్థుల తల్లదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ పర్యటనతో భారాస శ్రేణుల్లో

# ఉత్సాహం



**మడికొండ-నవభూమి:** ఓరుగల్లులో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పర్యటన ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.ఆదివారం మడికొండ ప్రాంతం రాంపూర్‌లో ఓ వివాహ వేడుకకు హాజరైన కేటీఆర్ అనంతరం నగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు స్వాగతం పలుకుతూ కడిపికొండ నుంచి హనుమకొండ వరకు గులాబీ తమ్ముళ్లు బైక్ ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, నన్నపునేని నరేందర్, డాక్టర్ తాటికొండ రాజయ్య పోటీపడి కార్యకర్తలను తరలించారు. బాలసముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయానికి చేరుకున్న కేటీఆర్ తొలుత కొద్దిసేపు కార్యకర్తలను కలిశారు. వారితో స్వీయచిత్రాలు దిగారు. కంటికి శస్త్ర చికిత్స చేయించుకొని హనుమకొండలోని నివాసంలో ఉంటున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని పరామర్శించారు. అనంతరం హుజూరాబాద్‌కు వెళ్తూ మార్గంమధ్యలో ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి, శంకర్‌నాయక్, కార్పొరేషన్ మాజీ ఛైర్మన్లు నాగూర్ల వెంకటేశ్వర్‌రావు, వాసుదేవరెడ్డి, సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్, విద్యార్థి ఉద్యమ నాయకుడు జోరిక రమేశ్, నాయకులు నార్లగిరి రమేశ్, భరత్‌కుమార్‌రెడ్డి, ఇండ్ల నాగేశ్వర్‌రావు, గబ్బెట శ్రీనివాస్, యాకుబ్‌రెడ్డి, దాస్యం విజయ్‌భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## కాటారంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే





**కాటారం,నవంబర్ 11 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ లలో మూడవరోజు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను విజయవంతంగా నిర్వహించారు. సోమవారం రోజున కాటారం గ్రామ పంచాయతీ లో నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వే ను కాటారం తహసీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ అద్దూరి బాబు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి లు సందర్శించి సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు.సర్వే లో ఎదురు అవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని ఎన్యుమరెటర్లకు సూచించారు.సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి, రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పగడ్బంధీగ నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో కాటారం ఎంపిడిఓ అద్దూ రి బాబు,తహసీల్దార్ నాగరాజు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి, ఎన్యుమరెటర్లు,గ్రామ పంచాయతీ కార్యదర్శి శఖీర్ ఖాన్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్‌జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**మహబూబాబాద్ నవంబర్ 11 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఆదివారం జిల్లా కౌన్సిల్ సమావేశం టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించ బడింది, దీన్ని జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారిగా టీపీటీఫ్ రాష్ట్ర కార్యదర్శి కదారి భోగేశ్వర్, అలాగే ఎన్నికల పరిశీలకులుగా సిద్దోజు కవిత హాజర్రై, నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ప్రకటించారు.ఈ కమిటీలో జిల్లా అధ్యక్షులుగా బలాష్టి రమేష్, ప్రధాన కార్యదర్శిగా పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుగా బొల్లం శ్రీనివాస్, మల్లెల సాంబయ్య, తండా ప్రభాకర్, జి. అనిత, చీకటి వెంకట్రామనర్సయ్య, చీకటి ఉపేందర్ ఎంపికయ్యారు. కార్యదర్శులుగా వై సాయిబాబు, రాచకొండ ఉపేందర్, సంగ శ్రీనివాస్, టి. రవీందర్, జి. కిషన్, పి. రవీందర్ రెడ్డి, కే. జనార్దన్, మరియు జిల్లా కార్యవర్గ సభ్యులుగా దైద వెంకటేశ్వర్లు, సబీయాభాను, సిహెచ్. శ్రీలత, జి. బాలు నియమించబడ్డారు. ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా కొత్త వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్లుగా చుంచు శ్రీశైలం, ఏ. సువర్ణ, సోమారపు ఐలయ్య ఎన్నికయ్యారు.



### ఆహార నాణ్యత లోపంతోనే మధ్యాహ్న భోజన

# కార్మికులను తొలగించారు

- ఐటీ శాఖ మంత్రి మంత్రి శ్రీధర్ బాబుపై అసత్య ఆరోపణలు సరికాదు
- మాల మహానాడు భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు భూపెల్లి రాజు









**కాటారం,నవంబర్ 11 నవభూమి ప్రతినిధి:**గత రెండు మూడు సంవత్సరాల నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులకి అందిస్తున్న ఆహారంలో నాణ్యత లేకపోవడంతోనే ఈ సంవత్సరం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల నిర్ణయం మేరకు వారిని తొలగించి ఇతర మహిళా సంఘం గ్రూప్ సభ్యులను నియమించడం జరిగిందని తెలిపారు.ఇట్టి విషయాన్ని మంథని నియోజక వర్గానికి చెందిన కొందరు నాయకులు ఈ సమస్య నీ రాజకీయం చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. పాఠశాలలోని విద్యార్థుల నిర్ణయం తోనే వారిని తొలగించినట్లు పాఠశాల ఉపాధ్యాయ బృందం తెలిపిందని పేర్కొన్నారు.పాఠశాల విద్యార్థులు ఆహారం నాణ్యతగా ఉండడం లేదని తెలపడం తోనే వాళ్ళని తొలగించి కొత్త వారిని నియించడం జరిగిందని తెలిపారు.మధ్యాహ్న భోజన కార్య క్రమం మొదలైన అప్పటి నుండి ధన్వాడ పాఠశాల లో ఇప్పటివరకు 15 మహిళా సంఘాల గ్రూపులకు చెందిన వారు సంవత్సరానికి కొందరు చొప్పున మధ్యాహ్న భోజన కార్మికులుగా పని చేశారని,గత సంవత్సరం చేసిన వాళ్ళు ఏ మహిళ సంఘాల గ్రూపులకు చెందినవారు కాదు,ఇతర గ్రూప్ సభ్యుల తరపున వీరు వంట చేసేవారు అని తెలిపారు.చిన్న సమస్యను సైతం రాజకీయం చేయడానికి కొందరు నాయకులు గుంటకాడినక్క లాగా ఎదురుచూస్తూ మంత్రి శ్రీధర్ బాబు,శ్రీను బాబుల పై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపు కుంటున్నారని అన్నారు.అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న నాయకులను ఓర్వలేక ప్రతి చిన్న సమస్యను భూతద్దంలో చూపిస్తూ తెర వెనకాల ఉండి నడిపించేది ఎవరు అనేది మంథని నియోజకవర్గ ప్రజలందరికి తెలుసని,వారికి పొద్దున లేవగానే మంత్రి శ్రీధర్ బాబు పై అలాగే శ్రీను బాబు ల పై అసత్య ఆరోపణలు చేయనిదే వారికి పూట గడవదని పేర్కొన్నారు.హైదరాబాద్ లో ఒక మహిళతో పాటు పత్రిక సమావేశంలో పాల్గొన్న మాల మహానాడు నాయకులు స్థానికంగా వచ్చి సత్య అసత్యాలు తెలుసుకొని అనంతరం మంత్రి పై విమర్శలు చేయడం మంచిదని తెలిపారు. అబద్దాలను సైతం నిజాలుగా మాట్లాడినంత మాత్రాన నిజాలు కావనీ ఇకముందు ఇలాంటి ఆరోపణలు చేసే ముందు స్థానికంగా ఉన్న వారిని సంప్రదించి నిజ నిజాలు తెలుసుకొని మాట్లాడ వలసిందిగా తెలియజేశారు.

# మైనారిటీ గురుకులాల్లో కార్పొరేట్ స్థాయి విద్య

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు–నవభూమి:**మైనార్టీ గురుకులాల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ మైనారిటీ దినోత్సవం సందర్భంగా సోమవారం డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించా రు.ప్రిన్సిపాల్ పసునూరి వనజ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన మహనీ యుడు అబుల్‌కలాం అని కొనియాడారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రథమ విద్యాశాఖామంత్రిగా చేపట్టిన సంస్కరణలతో విద్యా రంగం పటిష్టమైందని,ఆయన స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీ గురుకులాల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందని తెలిపారు. బాలికల చదువు సమాజానికి వెలుగు అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. గురుకుల విద్యాలయాలను అధునాతనంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నెలకొల్పా బోతుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో 1000 కి పైగా గురుకులాలు ఉన్నాయని, ఇందులో చదువుతున్న ఒక్కో విద్యార్థిపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ 1,25,000 ఖర్చు చేస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, భవిష్యత్తులో సమాజ అభివృద్ధిలో భాగం కావాలని విద్యార్థినులకు సూచించారు.ఆడవారికి అవకాశం ఇస్తే ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లో రాణిస్తారని స్పష్టం చేశారు.బాలికలు విద్యను ఆయుధంగా చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.బాగా చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు,దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ముత్తినేని సోమేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి,రూరల్ డెవలప్మెంట్ కమిషన్ డైరెక్టర్ వెంకట నారాయణ గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,2వ వార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి,మల్లేశం గౌడ్,శ్రావణ్ కుమార్, జేఎల్ కోఆర్డినేటర్ రేణుక, పిజిటి కోఆర్డినేటర్ రూప,టీజీటీ కోఆర్డినేటర్ సునీత, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,సైబర్ సెక్యూరిటీలో ఆన్‌లైన్ శిక్షణ

**మహబూబాబాద్ టౌన్ నవంబర్ 11 నవభూమి ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం ఆమోదిత నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణ అందిస్తున్నట్లు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీమాన్‌రెడ్డి తెలిపారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ. పీజీ, ఇంజినీరింగ్, డిగ్రీ, పాలిటెక్నిక్ చదువుతున్న లేదా పూర్తిచేసిన విద్యార్థులు, అలాగే ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైనవారు కూడా ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులని వివరించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 23 లోపు www.nationalskillacademy.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. మరిన్ని వివరాల కోసం 95058 00050 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

# గర్భిణీలకు ఉచిత న్యూట్రిషన్ పోషణ ఆహార వితరణ



**తొర్రూరు-నవభూమి:** పట్టణ కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంటల్ సర్జన్ డాక్టర్ మిరాజ్ హీన యాసిన్ పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం లయన్స్ క్లబ్ పెద్ద వంగర ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఉచితంగా న్యూట్రిషన్ తో కలిగిన పోషణ ఆహార వితరణ చేశారు.ఈ సందర్భంగా ఏరియా హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ పుట్టినరోజు పేద ప్రజల మధ్య జరుపుకోవడం సంతోషకరమన్నారు.అన్నం పరబ్రహ్మ స్వరూపం కావున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో గొప్ప కార్యక్రమం అన్నారు. భూమి మీద ఏ దానం చేసిన సంతృప్తి కలగదని ఒక్క అన్నదానానికి చాలు అనే సంతృప్తి కలుగుతుందని వివరించినారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పుట్టినరోజు నాడు ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల వారికి భగవంతుని అన్ని రకాలుగా దీవెనలు ఉంటాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్,డాక్టర్ ప్రియాంక, పారామెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ పెద్దవంగర అధ్యక్షులు ఎదునూరి శ్రీనివాస్, కార్యదర్శి ఎదునూరి రేణుక, కోశాధికారి రాపోలు శ్రీనివాస్, వైద్య సిబ్బందులు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి ఖర్చు నిమిత్తం ఆర్థిక సహాయం అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి నవంబర్11(నవభూమి):**రాయపర్తిమండలం పెరికేడు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఎండీ చందూబి రాజ్ మహ్మద్ ని పరామర్శించి, ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేసిన.ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పర పటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ .మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు జాజు నాయక్,స్థానిక మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు, మాజీ ఎంపీటీసీ బండి రాజబాబు, మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల మహేందర్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, వీరాస్వామి, ఆకుల సమ్మయ్య, భాషబోయిన సుధాకర్, కోలా సంపత్, గబ్బేట యాకయ్య, అంజాద్ పాషా, ఎండీ రఫీ తదితరులు పాల్గొన్నారు.



## కిమ్స్ ఫౌండేషన్ రీసెర్చ్ సెంటర్,హైదరాబాద్ సహకారంతో

# 13, 2024న జాబ్ మేళా

- అర్హత కల్గిన వారికి ఉచిత శిక్షణ,ఉపాధి అవకాశాలు
- స్త్రీలకు ఉచిత భోజన వసతి సదుపాయం
- పురుషులకు ఉచిత శిక్షణ మాత్రమే

**మహబూబాబాద్ టౌన్ నవంబర్ 11 నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో కిమ్స్ ఫౌండేషన్ %ఊ% రీసెర్చ్ సెంటర్, హైదరాబాద్ సహకారంతో అర్హత కల్గిన అభ్యర్థులకు ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నవంబర్ 13, 2024న జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి. రజిత ఒక ప్రకటనలో తెలిపారు.

**కోర్సు వివరాలు:**

1. జనరల్ డ్యూటీ అసిస్టెంట్

- శిక్షణ అంశాలు: మెడికల్ టర్మినాలజి, హ్యూమన్ అనాటమీ %ఊ% ఫిజియాలజీ, పేషంట్ కేర్ సర్వీసెస్, ల్యాబ్ డెమాన్స్ట్రేషన్, ప్రథమ చికిత్స, బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్, ఎం.ఎస్. ఆఫీస్, ఇంగ్లీష్ టైపింగ్ స్కిల్స్, ఇంటర్నెట్ కాన్సెప్ట్, సాఫ్ట్ స్కిల్స్ %ఊ% ఇంటర్వ్యూ స్కిల్స్.
- అర్హత: ఎస్.ఎస్.సి పాస్ లేదా ఇంటర్ పాస్/ఫెయిల్
- వయస్సు: 18-29 సంవత్సరాలు
- శిక్షణ కాలం: 3 నెలలు

2. హాస్పిటల్ బిల్డింగ్ ఎగ్జిక్యూటివ్

- శిక్షణ అంశాలు: మెడికల్ టర్మినాలజీ అబ్రివేషన్స్, ఔట్ పేషంట్ ఇన్ పేషంట్ బిల్లింగ్ ప్రాసెస్, క్యాష్ ఇన్స్యూరెన్స్ బిల్లింగ్, సాఫ్ట్ వేర్ ఆక్సెస్, బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్, ఎం.ఎస్. ఆఫీస్, ఇంగ్లిష్ టైపింగ్ స్కిల్స్, ఇంటర్నెట్ కాన్సెప్ట్, వర్క్ ప్లేస్ రెడినెస్, సాఫ్ట్ స్కిల్స్ ఇంటర్వ్యూ స్కిల్స్.
- అర్హత: ఏదైనా డిగ్రీ
- వయస్సు: 18-29 సంవత్సరాలు
- శిక్షణ కాలం: 3 నెలలు

స్త్రీలకు ఉచిత భోజన వసతి సదుపాయం, పురుషులకు ఉచిత శిక్షణ మాత్రమే కల్పించబడుతుంది.

ప్లేస్‌మెంట్: కోర్సు పూర్తయిన అనంతరం సర్టిఫికేట్‌తో పాటు ఆసుపత్రుల్లో ఉద్యోగ అవకాశాలు అందిస్తారు. అభ్యర్థులు తాము కోరిన ఆసుపత్రిలోనూ ఈ అవకాశాన్ని పొందవచ్చు.అభ్యర్థులు తేది: 13.11.2024 ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 2.00 గం.ల వరకు మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం, రూమ్ నెం. 25, రెండవ అంతస్తు, నూతన కలెక్టరేట్, కురవి రోడ్ లోని జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరుకావాలని సూచించారు.మరిన్ని వివరాల కోసం 8019816641, 8247255859, 6300061059 నంబర్లను సంప్రదించవచ్చు.

# చాంబర్ అభివృద్ధికి కృషి చేస్తాం

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**తొర్రూరు-నవభూమి:** తొర్రూరు చాంబర్ అభివృద్ధికి ప్రభుత్వం తరపున సంపూర్ణంగా కృషి చేస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తాజాగా జరిగిన చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మచ్చ సురేష్, ప్రధాన కార్యదర్శి తల్లాడి హిరాధర్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్ లతోపాటు కార్యవర్గ సభ్యుల ప్రమాణ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సోమవారం పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ లక్ష్మి గార్డెన్స్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ తొర్రూరు పట్టణ అభివృద్ధికి వ్యాపారస్తుల పాత్ర కీలకమని, వ్యాపారస్తుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.ఎక్కువ మందికి ఉపాధి చూపించే పారిశ్రామిక రంగం అప్పులు నష్టాల ఊబిలో చిక్కుకోకుండా ప్రభుత్వం ఊతమిచ్చేలా చూస్తుందన్నారు,రాష్ట్రంలో పారిశ్రామిక వికాసానికి ప్రభుత్వం తీసుకొచ్చే మెరుగైన విధానాలకు సహకరించాలని సూచించారు, సాంబార్ సభ్యులు సమస్యలు సూచిస్తే ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి,అధికారులతో కలిసి చాంబర్ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్



కాకిరాల హరి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, వరంగల్ ఛాంబర్ ప్రతినిధులు విద్యా ప్రకాష్, చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు పెరుమాండ్ల చక్రపాణి చలవాది సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు గంజి ప్రసాద్ రెడ్డి, రేవూరి శ్రీధర్, గుండా శ్రావణ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు వనమాల ప్రకాష్, వెంకటేశ్వర్లు, వినయ్ కుమార్, సంయుక్త కోశాధికారులు మచ్చ సుధాకర్, శ్రీనివాసరావు, సుధీర్ రెడ్డి, ప్రతినిధులు వజనపల్లి అనిల్ కుమార్, పంజాల ఉపేందర్, రేవూరి నర్సయ్య, గుండాల నరసయ్య, మోహన్ రెడ్డి, బిజ్జాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

